ప్రబంధ నిలయము

1271

మానససేవాగ్రంథమాల 14.

ఆనందశతకము

ఇది

సూరాబత్తుల సూర్యనారాయణచే

రచింపబడి

మానససేవాపత్రికయందు

ప్రకటింపబడెను.

రాజమహేంద్రవరము.

ఇది

శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1913.

వెల 2 అణాలు.

శా. లోపం బేమియు లేనిభోగము లిఁక భూలోకంబునం దెన్న న్సుఖం
బా పాత్రిల్లఁగఁ బాల దన్నఁగ నటం చానందము న్బొందరే?
కోపంబే యగు మందు నెంచి ముదము న్గోనన్ ప్రతిష్ఠించి మా
ర్గాపాయంబులు లేమి కెన్న గలదో? యానంద తేజోమయా! 7

మ. ఎవఁ డీలోకమునందు సజ్జనుఁడై యేపారిరక్తైన స్వదా
ర వితానంబును నేగి సేయక మహోలక్ష్యంబు నీమీఁద నే
తప్పు లంజేయకనో యతిప్రాణి సంబంధంబు ద్రోలంగించి నీ
పదలీలం దరిఁ జేర్చు మంచు వగదా! యానంద తేజోమయా! 8

శా. దోసం బెన్నడుఁ జేయఁ జూడ మన సెంతో చాపలం బందెడు
న్వేసం బైన సుఖంబు లేదు రలవ న్విశ్వాసంబులో నేరకే
న్నాసం బైనను వెంట రాదు గద లక్ష్మీకుఁ డైన న్దునన్
హా! సంసారప్రుఁ జిక్కఁ బాపగదవే! యానంద తేజోమయా!

మ. పరికింపఁ గుటుంబరక్షణమహాభారంబు మా నెత్తిపై
న్బొరగి న్మోయను శక్తి లేక వెతతో నుడ్డాడి దాటంగ నే
తెరవు న్గానక చిక్కుకొంటిమి గదా దీనావనాబంధనన్
హరిభక్తిని మముఁ గావఁ జూడఁగదవే! యానంద తేజోమయా! 10

శా. నాపాపంబులు కొండలై తగుగదే న న్నెప్డు పీడింప సం
తాపం బంపఁగ లేక సుక్కి చిక్కు చుటు చింతావార్ధి న్మున్గ నా
ర్తాపాదింగను నీపు నెక్కు నిరతు ల్గన్పట్టుమింజేసి యా
యాపన్నాప్తుల! గొల్లుఁ బ్రోవఁగదవే! యానంద తేజోమయా! 11

మ. వెతను లొక్కొనుటు స్వల్పకార్యములఁ గావింపంగ నే యబ్ధి సం
ఘటితో దాము మహాపదుయోజకులుగా దైవాఱున న్జెందుచు
న్జైజై నేని ద్రవుబుద్ధిలోప మనుమ న్జింతింతు రేదైన నీ
పదసంజేయక యున్న నాదిపవమా? యానంద తేజోమయా! 12

శా. నానాజాతులు భాషభేదములు నానాత్వంపుగంథగ్రంథముల్
జ్ఞానారంభములు గల్గజేసి నిలిపెన్ సమ్మోహపంగాఁ జేసి తా
నీసేవ్యుల్ బొగడంగ నేరరె పొరీశాన్యులౌ సిద్ధులున్
హానిం బాపి యొసంగు దక్షయము నానందతేజోమయా.

మ. జనకుండై తండ్రి యొసంగుసంపదను వేర్వేర్వాటి సర్వంబులం దో
ల్పదుకీతిన్ బక్కృతిపర్భావనశతిన్ శాంతిపంచకం బోసుఖం
బీకుదుపార్త్యములన్ మదిన్ గాంచిపి నే నీవేళ దుఃఖింతు, నా
యడలున్ బాపియు నిత్య మానుషము నిమ్మానందతేజోమయా.

శా. ధారల్ గట్టి యనారతంబు పడుచున్ దైవాజ్ఞ నావానలన్
దారిన్ బోయెడుపాంథుడు ద్దృహమున్ దాఁ గోరిన, నేను సం
సారంబందు పరియాప కోర్కెకరము పాపిష్ఠంబు నన్ వేల్గ ని
న్నారాధింతును నన్నుఁ గావఁగదవే! యానందతేజోమయా.

మ. కుదుబుద్ధుల్ వారియింపఁజేసి, మదిలోఁ జీకాకు బోఁగొట్టి, యం
పదరన్ జన్మములోనిచింతలను బాయన్ ద్రోసి, పాపంబులన్
వెడలన్ ద్రోసి, యుపేక్షఁ బాపి, తెలివిన్ బెంపొందఁగాఁ జేసి, నీ
యడుగుల్ వారిపుగఁ జూపి, ప్రోవఁగదవే! యానందతేజోమయా.

శా. యాగంబుల్ జపతీర్థముల్ పరితఃథల్ యాత్రల్ సమారాధనల్
భోగంబుల్ ధనదానముల్ జలకముల్ మ్రొక్కుల్ నివేదింపుటల్
బాగారంబులు వీనిమూలమున మోక్షం బెట్లు రాఁజాలు? నీ
యోగారామునఁ గాక భక్తవరదా! యానందతేజోమయా

మ. పురుషార్థంబుల నిచ్చి ప్రోచుకరుణాపూర్ణుండ వం చెంచి నే
నిరతంబున్ భవదీయనామభజనన్ నిష్కామినై చేయుదున్,
దురితంబుల్ దరిఁ జేరకుండఁ గృపతో దూరంబు గావించి నా
యరిషడ్వర్గముఁ బాపి కావఁగదవే యానందతేజోమయా.

ఆనందశతకము.

శా. నీవే దిక్కని నమ్మి నీమహిమలన్ నిత్యంబు సంకీర్తితో
భావంబందు తలంచుచుందును కృపాపారీణ! నామొఱ్ఱలన్
నీ వాలించి మనోవ్యథల్ గొనవు మన్ నిశ్చింతునిన్ జేయవే
వా? వందించుట పాడిసే? మానుషవే! యానందతేజోమయా.

మ. ఘనకారుణ్యవిశేషతన్ వెలయుచున్ నిగ్రహాంశంబు లీవై
మనుపం జాలుదు వందు నమ్మికని నీమం బొప్పఁగా నెప్పుడున్
నిను సర్వించెదు సజ్జనావళికి నెంతే నాపదల్ వాపుదో
యనఘా! పోగిన నీదు నీడనుండు నే నానందతేజోమయా.

శా. ఊహింపన్ పలు కాలవాలమయి పర్యూహంబు గానందునా
మోహభ్రాంతిని దిక్కుమాని ప్రుడను సత్వాంశంబుతోఁ దుర్విస్వభోన్
ద్రోహంబుల్ వ్యవహరించుదున్ నియత మార్గోద్యత్ విహంజేసి తా
నాహా! కాలునిచేతఁ గూలుదు రిసి కోయానందతేజోమయా

మ. నిగమంబుల్ వినుతింపఁ జాలవు గదా నిక్కంబుగా నీకథల్
జగతీచక్రములోని పండితులకున్ శక్యంబె వర్ణింపఁ? నేఁ
డిక నంచెందక చెప్పఁ బూనితిని తండ్రీ! యుపేక్షించి త్రో
యకఁబో కజ్ఞుఁడ నన్నుఁ బ్రోవఁగదవే! యానందతేజోమయా.

శా. నీకారుణ్యము నీమహామహిమ నీనిర్దోషచారిత్రముల్
నీకాలానుగుణప్రవృత్తియు నీసత్కంపుసద్భావముల్
నీకే చెల్లుఁ గదయ్య పుణ్యపురుషా! నన్ముక్తుం జేసి నా
యాకాంక్షల్ పరిపూర్తిఁ జేయఁగదవే యానందతేజోమయా.

మ. జనభావంబున సంచరించుచుంటి నిత్యంకన్ సదా పూనికన్
దుష్కృతుల్ పెక్కు లొనర్చి కాపరమునన్ దట్టుండనైనాఁడ నా
రయుడ గారుణ్యకటాక్షవీక్షణముతో నెగ్గుల్ దొలంగించి, యే
యపలున్ గల్గఁగనీక రక్షకుఁడవై యానందతేజోమయా.

ఆనందశతకము.

శా. ఓనిత్యాత్మక! యోపురాణపురుషా! యోసచ్చిదానంద! యో
దీనోద్ధారకృపాబ్ధి! వేదవినుతా! దివ్యప్రభాభాస్కరా!
ధ్యానవ్యప్రతిభాసమంచితమతీ! యోభక్తసంధాయకా!
జ్ఞానాధీన! ప్రపంచరక్షకమణీ! యానందతేజోమయా!

మ. అజ! ప్రాపంచికసృష్టి కొండుటకు గార్హ్యం బైన యీవేదిని
సృజకర్తన్ నిను వానివర్య తెడపన్ జింతింపలేకున్నచో
నిజమౌ నీమహిమాతిరేకము గన నేర్వ నెంతో? నీ కింకరున్
యజమానుండవు గానఁ బ్రోవవలె నన్నానందతేజోమయా.

శా. నాయంబు న్విషనాడి ముష్కారమునన్ నల్లాడుచున్ సౌఖ్యమై
యేయజ్ఞానపుఁగార్యమున్ గలుపఁగా నింతేని భీతిల్ల; నా
మామోహాపాయవిధానజీవులమరోన్మత్తంబుఁ బోఁద్రోలి యీ
యాయాసం బుడిగింపు లోకమున కోయానందతేజోమయా.

మ. జలధిన్ దాటఁగఁబూనుమానవునకున్ జర్చింపఁ బోతంబు గా
వలె, సంసారపయోధి దాటి సుఖులై నర్థిల్ల నీప్రేమ గా
వలయున్ దానికి పూన్కిమై నిను మదిన్ భావించి సేవింతు నీ
యలఘుప్రేమ లభింపఁజేయఁగదవే! యానందతేజోమయా.

శా. గోరంతైనసుఖంబు లేదు తలపన్ గోటానకోట్లై యధిన్
వారింపందగశక్తిచిక్క దెవు డాపాదిల్లు సంసారమం
దేరీతి న్నిను జేరి నీకరుణ నే నేసేవ గావింతునో
నారాటంబు దొలంగునో తెలుపవే! యానందతేజోమయా.

మ. భవబంధంబులఁ జిక్కి నీచ మగుతోవన్ బోవుచున్ దూలుచున్
విహరింపన్ బహుళంబు లౌవెతలతో వేసారుమాబోంట్లకున్
భవదీయం బగుసత్కృపారసఝురుల్ ప్రాప్తంబు గాకున్నచో
నవలంబించి తరింప నేది తెరు వౌ? నానందతేజోమయా.

ఆనందశతకము.

శా. ఆలోకింపుము నెంతమాత్రులును దోయంబుల్ గొనన్ బూన్కిలో
గాలానం జనరానిపట్టును దగన్ గాసిల్లుచేశ్యల్లు నూ!
మే లింతేనియు లేనిదానికయి కామింపంగరా దంచుఁ దా
మాలోచింపక మానవుల్ విషయుగా! యానందతేజోమయా.

మ. రమణీయం బగుసూర్యరశ్మిఁ గని తా రంజిల్లులే కంధకా
రములో నిల్చినిరాంధమట్లు, ప్రజ నీప్రజ్ఞావిశేషం బెఱుం
గమిచే పీడి యవిద్యలోఁ దవిలి చీకాకొందుమన్ రోయఁబో
రమలాత్మా! యది సౌఖ్య మన్నభ్రమతో నానందతేజోమయా!

శా. వాలాయంబు మదాంధులై నడుచుమన్ బాపాత్ములై మేము ని
న్నేలీలం దెలియంగ నేరరము తండ్రీ! మమ్ము రక్షింపవా?
బాలు ర్వ్యాధిని దిక్కులే కడలుమన్ బాధింపబడ్డప్పు తా
మాలోకించి పితల్ సహాయపడరా? యానందతేజోమయా.

మ. సుఖమెంతేఁ గల దంచు పామరతచే నుంటైన యోజింపకే
ముఖ మే లేనివికారమోహవశతన్ ముప్పొంది పాడైతి, న
న్నుఖలీకారముఁ జేయుదేని నరకాగ్నోరాశిపాలౌదు సు
మ్మఖిలాత్మా! యెటు గాచెదో కరుణమై యానందతేజోమయా.

శా. పర్యాసక్తిని మంచిచెడ్డలెఱియన్ బాటింపకే గర్వినై
నిత్యం బీయిహసంపదన్ మురియుచున్ నిశ్చింతతో నుంటి; నే
సత్యం బైనపదం బెఱుంగమిగదా సంస్తుత్యా! పాడైతి, న
న్నత్యర్థం బగునీకృపన్ మనుపవే! యానందతేజోమయా.

మ. కమనీయంబుగఁ దోఁచు లోకనటనన్ గామించి భోగంబె పో
తునుగా నమ్మి సతీసుతాదియుతుఁడై సౌఖ్యం బిదే యంచు దే
హము సార్థం బగు నంచు మెచ్చుఁ డయి మాయన్ జిక్కుమూఢాత్ముఁ; డో
దమిచెంతాత్మా! నినుఁ గొల్చి ముక్తిఁ దగునా? యానందతేజోమయా.

శా. ఆశల్ బాధించుచేత మనస్స్వాంతము నిద్రాభావముల్ జేయఁగా
శోకం బైనఁ దలంచితే మనుజులన్ లీలారతిన్ గట్టి తా
నాశం బందెడురీతి మాగతియు నన్యాయరీతుగా మాటు నా
నాశాపాశము గోసి కావఁగదవే! యానందతేజోమయా!

మ. మహాస్తోయంబగు సూర్యమండలము సామర్థ్యంబుచే సర్వదా
గ్రహసంఘంబును కక్ష్యలందు దిరుగంగాఁ జేయునట్లే ప్రజన్
బహుబంధం బగు లోకవృత్తమునఁ ద్రిప్పం జేసి దేరీతి మే
మహా! నీకృపఁ బొంది నిర్గలియు నా నానందతేజోమయా!

శా. ఎన్నో నీచములైన జన్మముల నన్నెత్తించి కర్మంబులన్
మున్నే వంతలఁ గూర్చితో యిపుడిదే ముప్పొంది వేసారితిన్
బున్నాం బౌను భజింతు గర్భనరకంబు న్బాపి రక్షింపుమా
యన్నా! బాములఁ బొందఁ జాల నిఁక నే నానందతేజోమయా!

మ. మేను నీ న్నర్చనఁ జేయువారలకు నేమో ప్రాప్తి తో నెంతు సా
ధన మై తంతును విందు సత్యమొ యసత్యంబో గదా నే నెఱుఁ
గను నన్నిప్పుడుఁ గాచి తుష్టుడవ మోక్షం బిచ్చి కాపాడి నా
యనుమానం బుడుగంగఁ జేయఁగదవే! యానందతేజోమయా!

శా. సుజ్ఞానం బడుగంటఁగా మదముచే శీతోష్ణతలంబందు నేఁ
బ్రజ్ఞాపంక్తిని దాఁట నంచు నెంచుకొనుచున్ బాపంబులన్ జేయుచో
నాజ్ఞోల్లంఘన మంచు దుర్గతికి డాయన్ జేయ కేపట్ల న
న్నజ్ఞానిన్ శరణాగతున్ మనుపవే! యానందతేజోమయా!

మ. నిను సార్థకుఁ డంచు నెంచుకొనుచున్ నిక్కంబుగాఁ గొల్చెదన్
నను శోధించిన నిల్వఁజాలను బ్రభో నాతండ్రి! రక్షింపవే
వినవే కష్టాలఁ దీర్పవే తనుపవే వెంపొందఁగాఁ జేయవే
యను సన్మార్గముఁ జూపవే మనుపవే! యానందతేజోమయా!

శా. ఎంతే చిత్రము వర్తిలంగఁ దనమాతృశ్రీని జూడంగ లే
కిం దందున్ బసిబిడ్డ గాంచుఁగతి, నీ వెం దుందువో యంచు నే
సందేహంబున సంచరించి తుదకున్ సత్యంబుగా నీవు నా
యందే యుండు టెఱింగితిన్ మనుపవే! యానందతేజోమయా!

మ. తనసామ్రాజ్యము పెంపు తాల్మి గుణమున్ దానంబు భాగ్యంబులన్
దనివిన్ బొందక దైవగాథలవలెన్ దైవాలి వర్ణించుచున్
వినలే దెవ్వరు నాకసిగ్గతి మదిన్ వేసారకే దుర్మదుం
డనయంబున్ జెలరేగుచుండుఁ దనలో నానందతేజోమయా!

శా. తెల్లం బై ముద మిచ్చి మోక్షదము నై దీపించి చోద్యంబుగా
నెల్లం జూడను జూడఁ బ్రాణమయమై యేకంబుగాఁ దోఁచుచున్
ముల్లోకంబుల నిండు నిన్ను గనకే మూర్ఖుండు తా మాయలో
నల్లాడున్ దుద కెట్లు ముక్తుఁ డగునో యానందతేజోమయా!

మ. వలక్రిందన్ గలధాన్యమున్ దినుట కై వాంఛించి బంధంబులోఁ
బలఁ బడ్డట్టిపులుంగురీతిని ననల్పం బైనసౌఖ్యంబు కాఁ
గల దం చెంచుచుఁ గార్యసంచయముచేఁ గర్మాత్మఖ్యనాత్రింబునం
దలవోకన్ బడి చిక్కితిన్ మనుపవే! యానందతేజోమయా!

శా. నిద్దం బైనకృపావిశేషగరిమన్ నిగ్గోరకుండంగ నే
ముద్దాపాపల నిచ్చి గేస్తులకు నామోదంబు సంధించి యా
మద్దున్ ముచ్చట లల్పకాలమువనే బోఁజేయుదీమాత్రిపున్
హద్దున్ బద్దునుగోర నేమిటికయా! యానందతేజోమయా!

మ. అనుమానింపక దీపమున్ మిడుత లాహారంబె యన్ భ్రాంతితో
జని దానిన్ గబళింపఁ జూచుగతి సంసారంబుపై నాశచే
తను దానన్ బడి కష్టముల్ తొడరినన్ దప్పించుకో లేము నీ
యనుకంపన్ మము గాచుచుండవలె నో యానందతేజోమయా!

శా. నాక్రోధంబు నశింప శాంతగుణమే నా కున్న దెందేని భూ
చక్రంబందున శత్రు వుండఁ గలఁడా? స్వామీ! యపాయంపుతో
వాక్రోధం బెడలించి శాంతగుణ విజయం జూడుమా ప్రాపనై
యాక్రందించెన దాని కేను సదయా! యానంద తేజోమయా!

మ. లసు వాహాటులచేత మిస్కుటముగా లాలించి విశ్వాస మొం
తో ఘటిల్లంగను సంచరించి తుదకున్ ద్రోహం బొనర్పంగఁ బూం
చి కృతఘ్నాకారము చేసి మానవులు గాసిం బెట్టుదుర్మార్గు లో
యఘనాశా! పర మంచఁ గల్గుదురొకో! యానంద తేజోమయా!

శా. శ్రీశాస్త్ర ప్రజన్మృముక్ మొదట నాకిష్టంబు నేఁ గోరుచున్
నీపాదంబుల నాశ్రయించితినొకో నిష్కల్మషా! చెప్పు నా
కీపాట్లేటికి తెచ్చిపెట్టితివి నీ కేయోగ్యుఁ గావింపలే
దాపాదిల్లిన చెట్ట బాపఁగదవే యానంద తేజోమయా!

మ. గణుతింపన్ శతవర్షముల్ మితిగఁ బల్కన్ విందుమా మాడఁగన్
క్షణమైనన్ సరి యుందు నమ్మఁ జన దీజన్మంబు! పాటించి స
ద్గుణ మందింమాకబుద్ధి చూపక సదా దుర్బుద్ధితో నుండి ని
న్నణుమాత్రంబు తలంపఁబోరు చెనువా రానంద తేజోమయా!

శా. నీకున్ జెప్పెడి దేమి లేదయిన నానిర్భాగ్య చిత్తంబు తా
రాకాపింబలె పట్టు నట్టి యిడుముల్ రానీకుమా యందు నిన్
లోకాధీశ్వరు వేడఁగా దొడఁగె నాలోపంబు మన్నించి నీ
వాకోర్కెన్ నెరవేర్చి కావఁగదవే యానంద తేజోమయా!

మ. పతితున్ ధార్మికుఁగా నొనర్తు వనుచున్ బల్కంగ నాలించి స
మ్మతితో నీపదదాస్య మే నెపుడు నేమం బొప్పఁ గావింతు స
ద్గతిఁ జూపించి ముదంబు నించి కృపతోఁ గాపాడుమో రక్షకా!
ఈతి దీనుండ నుపేక్ష సేయకు సుమీ! యానంద తేజోమయా!

ఆనందశతకము.

శా. నే నీలోకమునందు మంచికొఱకై నిక్కంబు వర్తింపఁగాఁ
బోఁక న్మేలును బొందఁజాల్ల నసుమన్ బుద్ధిన్ విచారించి యెం
తే నిర్దోషప్రయత్నకృత్యములఁ సలిపినన్ జిక్కుల్ తటస్థించె న
య్యో! నిర్మూలముఁ జేయఁ దోడుపడవే! యానందతేజోమయా!

మ. భవనాశా! భువనైకపోష! సుఖదా! బాహ్యాంతరవ్యాపకా!
రవికోటిప్రతిమానతేజ! వరదా! రాజత్కృపాసాగరా!
భువనాధార! పరాత్పరా! హితకరా! పూర్ణప్రభాశ్రీకరా!
యవివేకప్రవిభంజనా! నుతగుణా! యానందతేజోమయా!

శా. ఏలీలన్ జనియింప నీకు ముదమో యేలీల నెందుందువో
యేలీలన్ నిను గొల్వఁ దృప్తి యగునో యేలీల గాన్పింతువో
యేలీలన్ గృప జూపి కావఁ గలవో యేలీల నిన్ జేర్తువో
యాలోచించి వచింపవయ్య వరదా! యానందతేజోమయా!

మ. మనుజుండై జనియించినందులకు దుర్మార్గంబునన్ బోక పా
వనచారిత్రముతోడ జ్ఞానమయుఁడై వర్తించి నిన్ గొల్చినన్
మును దాఁ జేసినపాతకం బెడలఁగా ముక్తిం బడఁగన్ జాలు యే
యనుమానంబును లేదు దీన నిఁక నో యానందతేజోమయా!

శా. నాకర్మంబు ఫలియ పాకతన సాధ్యం బైనయాపత్తు నన్
సోకన్ బాధ సహింపలేక మదిలో శోకించుచున్ మూఢతన్
జీకాకొందుచునుంటి దానిఁ దొలఁగం జేయంగదే ప్రాపవై
యాకార్యం బన నెంత నీకు వినవే యోయానందతేజోమయా!

మ. మితిలేకున్నవి చేష్టకార్యము లహో మే లంచు నేఁ జేసినన్
వెతలన్ మున్గుచుఁ జింతతోడను సదా వేసారి వేసారి యే
గతి లేమిన్ జెడిపోదుఁ గానఁ గొలుతున్ గాపాడి దుర్బుద్ధులన్
హతమున్ జేయుము చిక్కు దీర్పఁ గదవే యానందతేజోమయా!

శా. దేహం బింతయు సత్పథం బెఱుఁగకే నీచప్రవృత్తుండ నై
క్షేమం బింతయు లేక మిక్కుటముగాఁ జింతించుచున్ భీతిచే
స్వామీ! కావవె యంచు మ్రొక్కెద నాశ్వాసించి యాప్తుండ వై
యామోదం బిడుమన్ భయం బుడుపవా! యానంద తేజోమయా?

మ. పతి గారాముననిన్ భజించి కృపకై వాంఛించుచున్నట్టి నేఁ
గష్టగండ్లం బడి చింతలో మిడుకుమన్ గాపాడు దిక్కం చహా!
కడు నాసన్ బడియుంటి నీ విఁకను నిష్కాపట్యమున్ బూనుచో
నడేల న్నాపు నిఁ కేటికక్కు? జనకా! యానంద తేజోమయా!

శా. వేలున్ లక్షలు కోట్లు గల్గుకొలఁదిన్ గ్రొంబు సౌఖ్యంబుగాఁ
గాలంబున్ గడుపంగఁ జూడఁగ దృఢాకాంక్షాపదేశోజ్జ్వల
జ్వాలం బడ్డ గ్రంథముల్ బడెదు నా స్వాంతంబు సంతృప్తి యి
వ్వాలంబించి చరింపు సాధనముగా నానంద తేజోమయా!

మ. ధరలో నాశ్రితు లుండునంతవఱకున్ దారిద్ర్యమాలిన్యశో
కరుజోపద్రవబాధలం గడపుమన్ గాపాడి యంత్యంబునన్
స్థిరసౌఖ్యంబును బొందఁ జేయుటకు నా చిత్తంపుఁ జాంచల్యమున్
హరియింపించి శముక్రేఁ జూపఁ గదవే! యానంద తేజోమయా!

శా. క్రోధం బింతయు లేక మేలు పరిజకున్ గూర్పంగ నే రెంతు, గా
మేధానంతుఁడ చిక్కులం బడుచుకా మేఁ లింతయున్ లేక, యే
సాధుపరిజ్ఞయు లేనిమాగతి యిఁకన్ శంకాకళంకంబె గా
యాధారంబయి దేవ! కావఁ గదవే! యానంద తేజోమయా!

మ. కడలిన్ బోవుచు యానపాత్రి నడుమన్ గాసిల్లుచున్ గాలిచే
సుడిగుండంబునఁ జిక్కి ముంపఁబడునా శోకన్, జగంబందు నేఁ
జెడుకష్టంబులలోన మున్గి మిగులన్ జే టొందియున్నాఁడ; నా
యొడలున్ బాపి సుఖంబుఁ గూర్పఁ గదవే! యానంద తేజోమయా!

శా. ఏమాత్రంబును రెక్కవాల్చి పెదపకే యుల్లంబునం బిల్లలం
బ్రేమన్ బెంచెడుకుక్కుటంబులు గదే, న న్నాదరింపుగా నియ్యెడన్
మోమాటంబుగ లోకనాథ పరికృతి యీము న్పుంక దాటింప న
య్యా! నామమున్ దిన జిహ్వ; బాధం బడలే నానందతేజోమయా!

మ. తనువే నిత్యము గా దటంచు దెలిసియున్ దాత్మీక దీనక నేర్చి సా
ధనసంపత్తిని జేర్చి పాపముల చే దస్స్వప్నముల జూచుటే
జనసంఘంబును మోసపుచ్చి పగచే సాధింపగా జూచు నీ
యన్యాయంబ్ వోనసు బొందరో? తెలపవే? యానందతేజోమయా!

శా. నేఁ గాంచంబు నవసాంగంబు గాంచ కడిగా నిత్యంబు జాగర్తతో
రాగం బొప్పంగఁ గొల్చి కోర్కెలను గోరన్ బోషితై నాకెంకి నా
బాలున్ జూడక యున్న నేమగతి? దేవా! తెల్పగన్ నీదు భాం
డాగారంబు కొఱంత నొందెడినో? యానందతేజోమయా!

మ. నను సన్మార్గమునుండి పాపి చెలుపన్ నాయింద్రియానీక మే
మనమున్ గాసిలఁ జేసి సంతతము దుర్మార్గంబునన్ ద్రిప్పెడున్
నిను సేవించెడి నింద్రియానుల నెటుల్ నిర్మూలముం జేసి న
న్ననుకంపన్ గుణయుక్తునిన్ మలుపవే! యానందతేజోమయా!

శా. దాసోహం బని వ్రాసి లోంగి యడుగన్ ధాత్రీస్వామున్ జూపవో
నీసామ్రాజ్యము కొల్లబోదు గదదే నీభక్తు లెల్లప్పుడున్
గాసిం జెందిన నీకె లోపము గదా కాపాడఁ గాఁ బూని నీ
వాసాదింపుము వారికోర్కెలిక నో యానందతేజోమయా!

మ. సుగుణాత్మా! తలపోతకున్ గడుగి నేఁ జూడంగఁ జూడంగ నీ
జగతీచక్రమునందు నీమహిమలే సర్వత్ర గన్పట్టె నా
వగ బాపెన్ నినుదక్క నే నితరుఁ గొల్వం బోను నా మిత్రుంక నా
యగచాట్లం దొలగింపుమా కరుణనై యానందతేజోమయా!

శా. భూతాత్మా! ఫల మేమి కద్దనుచు నీబుద్ధిన్ విమర్శింపవా
దాతన్ బేదను జేసి లోభిని ధనాఢ్యత్వుండు గాఁ జేయుదో
నీతాత్పర్యము మార్పవేని వృథగా నింద్యుం డితం డన్న దుః
ఖ్యాతిం బొందెద వయ్యా యల్పమునకై యానందతేజోమయా!

మ. తనరాతన్ గణియింపఁ బో కెపుడు గోతన్ గూల్చుబాబావలెన్
దనదారిన్ బడిపోవుఁ దుందుడుకుగాఁ దర్జించి భర్జించినన్
మన నేమాత్రము లోఁగ కుండియు ననున్ మాప న్విజృంభించు నా
కనుకూలంబుగ దానిఁద్రిప్ప గదవే! యానందతేజోమయా!

శా. శ్రీకల్యాణగుణాకరా! శుభకరా! సేవాకరశ్రీకరా!
లోకాధార! పరోపకార! సుకృతీ! లోకోత్తరా! యీశ్వరా!
యాకారాదివికారభావరహితా! యవ్యక్త! యాద్యంతశూ
న్యా! కారుణ్యనిధీ! సనాతనవిభూ! యానందతేజోమయా!

మ. సతతంబున్ బహుజాగరూకతను నేఁ జర్చించి యోజించినన్
బ్రతియంశంబున శంక దోఁచి కలఁపన్ భావంబు భీతిల్లు నా
గతి తబ్బిబ్బును బొందఁ జేయక యెటన్ గాపాడ ని న్నిప్పుడే
నతిదీనంబుగ వేడెదన్ మనుపవే! యానందతేజోమయా!

శా. బేలై యుండుట మాని జీవులకు నేవేళన్ దయాబుద్ధితో
మేలున్ జేయుము భేదమున్ విడచి తా మేధావి యై యుండుటే
మూలాధారము సర్వధర్మముల కాపాంత న్ననుం జేర్పవే
యాలస్యం బగు నేని మోస మగు నో యానందతేజోమయా!

మ. వినుచున్ బల్కుచు నీతిబోధలను దా వేమారు నుంతేనియున్
దనచాంచల్యముఁ బాయవే దిరిగి సంతాపించెదున్ బిమ్మటన్
మన సిం కెట్టులు నేఁ బరంబు గనుటల్ మన్నించి సన్మార్గమం
దనయంబున్ జరియింపఁ జేయఁ దగవే! యానందతేజోమయా!

శా. నీచం బైనపదంబునన్ నడచినన్ నిందింతు రన్నట్టిసం
కోచం బింతయు లేక యే తిరుగుటన్ గోల్పోయితిన్ మేలు నే
నాచర్యన్ గొన ముక్తి యబ్బుటయు లేదంచున్ వినన్ వచ్చెనా
యాచింతన్ నిను మంచి నియ్యవలెనం చానందతేజోమయా!

మ. సదయా! లోపము లేనిమర్త్యునిఁ గనన్ జన్మింపఁగాఁ జేయ నే
ముదమున్ బొందితి నంగసౌష్ఠవమునన్ ముం దైన రా నీకుమా
కొదువన్ నా కని నిన్ను నే ననయమున్ గొండాడుచున్నాఁడ సా
యదరున్ దీరఁగఁ జేసి నా కభయ మి మ్మానందతేజోమయా!

శా. ప్రామర్త్యం బగుబాధ లేనిమిషు మాపాదింతువో తేట గా
దీవర్యం గడుఁ జిక్కులం బడిన నీ కేమీ వినోదంబె యా
నా చూడంగను మానవంబునకుఁ బ్రాణం బూడుటల్ పిల్లి కా
రా చర్లాట లటన్నరీతి తగునా! యానందతేజోమయా!

మ. అవనీనాటకసూత్రధారుఁడవు నీ వాడించిన ట్లాడుమా
నవలోకంబున కేల గూర్చితివి హీనం బైనప్రారబ్ధతా
లవమం దెందుల కెంతకాల మిటు లాలాపింపఁగాఁ జేయు ది
ట్లవమానించుట మంచి గాదు వినుమా! యానందతేజోమయా!

శా. వాతం బించుక వీచినం గదలు దీపం బట్లుగా వ్యాకులం
బై తూగాడుచునుండి చిత్త మనయం బాయాసమున్ బొందుచున్
భీతిన్ జింతిలుచుండు దానివెఱపున్ దీర్పంగ నేర్పున్న నీ
వాతోడ్పాటును జేయఁ బూనుకొనవే! యానందతేజోమయా!

మ. వడచే శోషిలునట్టిమానవునకుం బానంబె ప్రాపౌనటుల్
వెడసంసారములోనఁ జిక్కి వెతతో వేసారుచుం దూలుచుం
దడబా టొందెడుప్రాణికోట్లకును నీదాక్షిణ్యధాటిన్ భవం
బడఁగుం గావున జూపు మట్లు కృపతో నానందతేజోమయా!

శా. వీ లౌనంతకు పొంచి నిల్చియు సమీపింపన్ బకం బల్లవన్
మీలన్ బొట్టను బెట్టుకొన్నగతిఁ దా నేర్పొప్పఁగా మృత్యు వా
లీలన్ మ్రింగుచు నుండు నెల్లరను జాలిం బొంది రక్షింప నీ
వాలోచించి యకృత్యమున్ గెడపవే! యానందతేజోమయా!

మ. చదువన్ నేర్చినయంతనే గలుగునా సత్యం బుదారత్వ మా
పద దప్పించెడుబుద్ధి శాంతతయు విశ్వాసంబు సారస్యమున్
సదయాత్వం బివి లేనివారిగతి యోసర్వేశ! యె ట్లున్నదో
యువి నీకే విశదం బెఱుంగ రాదు లో యానందతేజోమయా!

శా. సామీప్యంబునఁ జేరి పుత్రకుఁ డపేక్షన్ వీడకే వేఁడఁగా
నామారామును దీర్చుతల్లిగతి నిన్నాశించి యేవేళలన్
నీమం బొప్పఁగఁ గొల్చి కోరువరముల్ నిశ్శేష మౌనట్లుగా
నామోదంబున నిచ్చి కావఁగదవే యానందతేజోమయా!

మ. తినుచున్ మూర్కొనుచున్ ధరించుచును వృద్ధిన్ బొందుచున్ జూచుచున్
వినుచున్ సౌఖ్యము నొందుచున్ మురియుచున్ విజ్ఞానహీనుండు తాఁ
దనియున్ నిత్య మటంచు నమ్మి, యది నిత్యం బైనయానందమా?
యనువర్తించిన మంచికర్మయె సుఖం బానందతేజోమయా!

శా. నీసృష్టిం గలనారికేళతరువే నీర్వట్టినన్ బెంచినన్
వేసంగిన్ బ్రజకోర్కె దీర జలసృష్టిం జేయుచుండెం గదా
గాసిం జెందినవారు నిన్ గొలువ నీకారుణ్య మిఁకఁజాల వే
లా? సంతృప్తిని జేసి కావఁ గదవే యానందతేజోమయా!

మ. చెవులున్ గన్నులు పాటవం బుడిగినన్ క్షీణించినన్ రక్తమున్
జవసత్వంబులు రూపు మాసినను వీసం బేనియున్ మార్పుఁ జెం
దవు లోభంబును కామమోహములు క్రోధం బింక వేళ్ళాని; యీ
యుపయోగంబును మాన్ప నిన్ గొలతు నే నానందతేజోమయా!

శా. నీచుం డై చెడు నంచు నెంచి సుతునిన్ నిత్యంబు జాగ్రత్తతోఁ
జూచున్ సత్పథమందుఁ ద్రిప్పఁ బిత; యాజోకన్ బ్రభుత్తుండ వై
యేచిక్కున్ బడ కుండ నుండుటకు సద్వృత్తిన్ బ్రసాదించి యి
మ్మాచంద్రార్కము నిన్నుఁ జేరి మననా నానందతేజోమయా!

మ. ఎర యంచున్ గబళించి గాలమున మీ నేరీతిగాఁ జిక్కున
ట్లరయన్ బ్రాజ్ఞతలేమి నొందుచును నే నాశింతు నేకృత్య మే
దురితం బైనను నందునన్ జెడుదు నిర్దోషంబుగాఁ ద్రిప్పుమా
హరువౌమార్గమునందు మేలు గన నే నానందతేజోమయా!

శా. న్యాయంబందున దృష్టి గల్గునరులే యాపత్తులన్ మున్గఁగా
హేయం బైనయకృత్యముల్ నెఱపువా రేకష్టముఙ్ బొంద; రీ
వేయుద్దేశముచేతఁ జేసితివొ యీయేర్పాటు లీరీతి న
న్యాయం బౌ నిది తీర్చి కావఁ గదవే యానందతేజోమయా!

మ. అనువౌ కోకిలకూజితంబులను దా మాలించి కాకంబు లో
గ్వనికీతిన్ నిను మోక్షదాయకుని భావంబందుఁ జింతించువా
నెనువెంటన్ విషయాళి చుట్టుకొని న న్వేధించు మాన్పింప; నీ
యనరున్ బాపుము నిన్ భజింతు శుభమా నానందతేజోమయా!

శా. ప్రేమించుచున్ సుఖ మన్నఁ, గష్ట మనినన్ జెగ్గిల్లు నామానసం
బేమో? సైఁపఁగఁ గల్గఁ గష్టము సుఖంబే యౌర యభ్యాసికిన్
సామాన్యంపువిపత్తులోఁ గలయోజన్ మాకు నేర్పింపవే
యామార్గంబున వచ్చి చేరుదుము ని న్నానందతేజోమయా!

మ. బలముఙ్ విద్యయు బుద్ధి కౌశలము సద్భావంబు సంపత్తియున్
గలవాఁ డయ్యును కార్య మూనుకొన నీకారుణ్యమే లేనిచోఁ
దొలఁగుఙ్ సాధ్యము గాక యం చెఱిఁగి నీతోడ్పాటుకై కొల్తు న
న్నలయం జేయక తోడుపీడ యగుమా యానందతేజోమయా!

శా. నాతండ్రీ! గుణ మెంచఁ బోక సతతం బాసక్తితో స్వాంత మెం
తో తుచ్ఛం బగుకోర్కెఁ గోరి విషి; దాదుర్బుద్ధి మాన్పించి యే
లా తెల్లంబుగ మేలుకీడులను దెల్పం జూపవో దీనర
క్షా! తప్పున్ సవరింపు పూర్ణముగ నో యానంవతేజోమయా!

మ. చిలుకల్ పుష్పితశాల్మలిన్ గని భ్రమన్ జేరంగ నం దేమియుఙ్
ఫలముల్ చేపడ కుంఠితన్ ఁదుచకే వర్తించునారీతి నే
నిల భోగంబుల నమ్ముచుఙ్ ఁదుపలే నేమోస మే తెంచునో
యలవాటున్ దొలఁగించి కావఁగదవే యానందతేజోమయా!

ఆనందతేజోమయా

శా. శుభవాఙ్మాత్రక! నీదునామభజనం బొప్పారఁగాఁ జేయఁగా
శోభింపన్ గడజాలినాఁ డయినఁ దేజోమానినీయాత్మఁ ద్రై
నీభక్తిప్రభ నీచబుద్ధిఁ గెడపన్ నిక్కంబు ముక్త్యాప్తికై
నాభాగ్యం బిడి చేరఁ దీసికొనవే యానందతేజోమయా!

మ. వడిగాలిన్ జనుదూది రైనఁ దుద కేపార్శ్వంబునందో క్షితిన్
బడురీతిన్ మనుజుండు కర్మవశతన్ వర్తించుచుం దానవే
పడయున్ నీచపుజన్మ మట్టిగతి మాన్పన్ ద్రిప్పి రక్షింపు మే
యెడలున్ గల్గఁగనీక నిన్నొలతు నే నానందతేజోమయా!

మ. ఘనుఁడౌ దేవుఁ డొసంగు మట్టి యని దుష్కార్యంబులన్ జేసి రే
పున సామాన్యుని గొల్వ లాభ మగునా? పొందంగ సద్వర్తనన్
దనయంతం గృషి చేయ సాయపడి మోదం బొప్పగా వాంఛితం
బనుసంధింతువు గాని యూరకిడుదే? యానందతేజోమయా!

అభిప్రాయములు

రాజమహేంద్రినగరమందుఁ బాలపాఠశాలలో వ్యాయామశాస్త్రబోధకోద్యోగమునందున్న మ॥ శ్రీ॥ సూరాబత్తుల సూర్యనారాయణగారు రచియించిన శతకములలో నానందశతకము పరిశీలించి చూచినాఁడను. వీరు బాల్యవయఃప్రభృతి కవితారచనయందు నభిరుచి గలిగియున్నారు. సర్వదా పండితాశ్రయణతత్పరులై వర్ధమానచంద్రస్థితిని వర్తిలుచున్నారు. కావుననే వీరు భక్తిజ్ఞానవైరాగ్యములను బోధించునట్టియీశతకంబును నింత సరసంబుగా రచించుటకుఁ గారణం బని నేఁ దలంచెదను. ఇందుమించుగా నిందలి ప్రతిపద్యంబును లోకానుభవసిద్ధంబులైన దృష్టాంతరంబులతో నిండి యుండి యుపమాద్యలంకారంబుల భూషింపఁబడి యున్నది. ఇయ్యది చదివినసదుపరులకు నానందమ్మును గలిగించుచు భక్తిజ్ఞానవైరాగ్యమార్గప్రియంబును గరతలామలకంబుగాఁ గనఁబఱచు ననుట కెంతమాత్రమును సందియంబు లేదు. రచనాశైలి సమస్తజనులకును సుబోధకం బగునట్టులు శోభిల్లుచున్నయది. కాఁబట్టి సద్గుణదేశంబులకుఁ గోశాగారంబైనయీశతకము సజ్జనసమాదరణీయంబై యుండు నని నే నెంచెద.

రాజమహేంద్రవరము } కల్లూరి వేంకటరామశాస్త్రి,
12 అక్టోబరు 1912 } ఆర్ట్సుకాలేజి, ఉభయభాషాధ్యాపకపండితుఁడు

ఆనందశతకము — ఇది రాజమహేంద్రినగరము టౌన్ స్కూలునందు వ్యాయామశాస్త్రోపాధ్యాయుఁడుగా నున్న శ్రీ సూరాబత్తుల సూర్యనారాయణగారిచే మృదుమధురశైలిని రచింపఁబడిన నీతి, భక్తి, జ్ఞానశతకములలో నొకటి యగు భక్తిశతకమై ప్రతిపద్యము సార్థకమై తనరారుచున్నది. ఇందు నేనెని కొన్ని స్వల్పదోషము లున్నను పుస్తకములు స్తోత్రపాత్రములై పాఠకులకు భక్తిపరవశులం జేయఁగలవు అని తలంచెదను. ఇదివఱలో నీరసకవితాగ్రంథములు కొంచె ఉత్కృష్టశతకములు కొన్ని రచించి యున్నారు. అట్టిసారస్వతప్రియులు గ్రంథములు బాలకలిగ్రంథ మెంచుము దీనిపోషక మున్నదై యున్న దని నాప్రియముగ సంతోషించుచుం బరమేశ్వరుఁ డాయన కాయురారోగ్యము లొసంగుఁ గాక —

మ. నిగమంబుల్ వర్ణింపఁ జాలవు గదా నిక్కంబుగా నీకథన్
జగతీచక్రములోనిపండితులకున్ శక్యంబె వర్ణింప నేఁ
దగ నం దెంతటివాఁడ బాలిశుని నానందశ్రీ! యుపేక్షించి త్రో
యకఁ బోషింపుము నన్నుఁ బ్రోవఁ గదవే యానందదేవోమయా!

అని ప్రార్థించు సుజనవిధేయుఁడు
శ్రీపాద లక్ష్మణమూర్తిశాస్త్రి.

మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

సచిత్రమాసపత్రిక.

రాజమహేంద్రవరము.

పత్రికాసంపాదకులు — నాళము కృష్ణారావు, సత్యవోలు అప్పారావు.

మ. గిరిమున్ స్వర్గము నేకభూషణములై కన్పట్టునందంబుగన్
బరమాత్మం బఖిలప్రపంచమయుఁడై భాసిల్లఁ గానన్ జరా
నిరూపోజ్జ్వలసర్వభూతములకున్ సంప్రీతి గావించుచున్
నిరతిన్ మానవసేవ సర్వజనముల్ నిత్యంబు సేయందగున్.

భూమండలమున మనభరతఖండముతక్క తక్కిన దేశములెల్ల నిక్కాలమున నాగరికాగ్రగణ్యములై సమస్తసౌఖ్యములతోఁ దులతూగుచు భూలోకస్వర్గములో యన భాసిల్లుచున్నవి. నిన్న మొన్నటివఱకును గన్నుల దెఱవని విదేశీయులు తమ గాఢనిద్ర నుండి మేల్కాంచి యొక్కపెట్టున మహోన్నతదశ నందుచున్నారు.

అనేకశతాబ్దములకుఁ బూర్వమే లోకపూజ్యులగు మహాత్ములచేతను, జగద్విఖ్యాతయశులగు చక్రవర్తులచేతను, దేశభక్తులగు ప్రజలచేతను ప్రకాశించుచు సకలలోకగురుపీఠము నధిష్ఠించిన మనభరతవర్షము నేఁడు కళావిహీనమై యధఃపతిత మగుచున్నది.

అశేషశేముషీధురంధరులగు దేశబంధు లహోరాత్రములు శ్రమపడి సముపార్జించిన జ్యోతిశ్శాస్త్రము గగనకుసుమ మైనది. వైద్యశాస్త్రములు మందునకైనఁ గానరాకున్నవి. శిల్పములు స్వల్పము లైనవి. చేతిపనులు చేఁజారిపోయినవి.

అజ్ఞానవ్యాధిగ్రస్తమై ప్రాణమాత్రావశిష్టమై యున్న మనదేశదేహమును సమయానుచితోపాయసిద్ధౌషధసేవనంబున నారోగ్యయుక్తముగఁ జేయక కతిపయకాల ముపేక్షించితిమేని నపాయము సంభవించును. కావున మనయార్యసంస్కృతిమును సముద్ధరింపవలయును. మనయాచారముల సంస్కరించుకొనవలయును. సారస్వతము నుజ్జీవింపఁజేయవలయును. ప్రకృతిశాస్త్రములం బలపరచుకొనవలయును.

ఇవ్విధమున మానవసేవ సేయవలయు ననియె యీ 'మానవసేవను' నెలకొల్పినారము. మానవసేవయె దేశసేవయు, దేశసేవయె యీశ్వరసేవయుఁ గావున దీనిం జేఁబట్టి మీపట్టివలెఁ బోషించుభారము మీపయిం బెట్టినారము.

64 పుటలను గలిగి, చిత్రపటశోభితమై విలసిల్లు నీపత్రిక సర్వజనసులభముగ నుండునట్లు సంవత్సరమునకు రు. 3 లు మాత్రమె చందా నేర్పఱచినారము. అభిమానులకు రు.5 లు; పోషకులకు రు. 10 లు; రాజపోషకుల యాదరము వారియనుగ్రహాధీనము.

మానవసేవాకార్యస్థానమున వెలకు దొరకుగ్రంథములు.

రాజమహేంద్రవరము.

1. కబీరు—ఇందు చరిత్రాంశము వచనముగను, ఉపదేశములు పద్యములుగ నుండును.
అత్తిలి సూర్యనారాయణగారిచే రచింపబడినది. 0-2-0

2. బంగారుకుంప—నిడుదవోలు వేంకటరావుగారి విరచితము. 0-2-0

3. అగ్గిపెట్టెలయంత్రశాల—కందుల శ్రీమన్నారాయణగారి విరచితము. 0-4-0

4. లోకపావనశతకము—ఇందలిపద్యములు భక్తిరసము నొలికించును.
ఆకుపూడి సోమనాధరావుగారిచే రచియింపబడినది. 0-2-0

5 కోటిలింగశతకము—ఇందలిపద్యములు నీతిని, దేశభక్తిని పురికొల్పును.
సత్యవోలు అప్పారావుగారిచే రచింపబడినది. 0-3-0

6. స్త్రీలయెడ మనము గావించు పంచమహాపాతకములు—
నాళము కృష్ణారావుగారిచే రచింపబడినది. 0-1-0

7. మీరాబాయి—మీరాను ప్రధానమైన నాటకము. ఇందు దేశాభిమానము,
స్వార్థత్యాగము, స్త్రీసాహసము ప్రదర్శింపబడును.
మంగిపూడి వేంకటశాస్త్రిగారిచే రచియింపబడినది. 0-10-0

8. భారతీయసందేశము—స్వదేశాభిమానమును, విదేశయాత్రవలనఁగలుగు
ప్రయోజనములను వెల్లడించు నొకగ్రంథము. 0-1-6

9. భక్తితరంగిణి—ఇందు భగవద్భక్తి, దేశభక్తి, మానవసేవ మున్నగువాని
గూర్చిన పద్యములు గలవు. 0-2-0

10. దేవేంద్రనాథచరిత్రము—అత్తిలి సూర్యనారాయణగారి విరచితము. 0.2.0

11. అనాథాభ్యుదయము—దిక్కులేనిపిల్లలగువారలను, వారివలన దేశమునకుఁ
గలుగుమహోపకారములను దెలుపు గ్రంథము. 0-2-0

12. క్రొవ్వొత్తులు చేయువిధము— 0-1-0

13. బాబా గురునానకు చరిత్రము—వి. సుబ్బకృష్ణయ్యగారి విరచితము. 0-1-6

14. ఆనందశతకము—ఇందలిప్రతిపద్యము భక్తిరసప్లుతమై యుండును.
సూరాబత్తుల సూర్యనారాయణగారిచే రచింపబడినది. 0-2-0

15. శాస్త్రీయవివాహము—వివాహభేదములు, ధర్మములు, విధులు దెలుపును.
పాలపర్తి నరసింహముగారిచే రచింపబడినది. 0-1-0